# ● కొత్త రచయితలు

"ఎవరు కావాలండీ మీకు?"

"నరసింహమూర్తిగారి ఇల్లు ఇదే నాండీ?"

"ఇదే! నాన్న బజారుకెళ్లారు. వారికోసమే వచ్చారా?" అడిగింది ఆమె.

"అవునండీ! ఎప్పుడొస్తారు?"

"బహుశ దార్లో వుండొచ్చు. రండి కూర్చుందురుగాని" లోపలికి దారి తీస్తూ అంది. ఆమెను అనుసరించాను. కుర్చీలో కూర్చుని టీపాయి మీదున్న పత్రికని చేతుల్లోకి తీసుకుంటూ అడిగాను— "ఇంట్లో పెద్దవారెవరూ లేరా?"

"అమ్మ ఇప్పుడే పక్కింటికి వెళ్లింది" అని చెప్పి లోపలికి వెళ్లిపోయింది.

ఎంత అందంగా వుంది! అందమా కాదు–అది అందానికే అందం! మనసులోనే మా అక్కకు కృతజ్ఞతలు తెలుపుకున్నాను. ఎందుకంటే ఈ సంబంధం గురించి వ్రాసింది ఆమే కనుక.

పది నిమిషాల తర్వాత ఆమె కాఫీ కప్పుతో వచ్చింది.

కప్పు అందిస్తూ "మీరెవరి తాలూకో చెపుతారా?" అడిగింది.

కప్పు అందుకుంటూ ఆమె ప్రశ్నకు సమాధానం చెప్పకుండా, "నరసింహమూర్తిగారి రెండో అమ్మాయి నమ్రతంటే...." అని ఆగాను.

"నేనే!" ఆమె ముఖంలో విస్మయం. నా ఆనందానికి హద్దులు లేవు. ఇంత అందాన్నే నేను చూడనున్నది అన్న నమ్మకం కలిగాక వివరాలు చెప్పడం ప్రారంభించాను.

అంతా విని చిన్నగా నవ్వుతూ "అయితే మీరు పెళ్ళిసంబంధం చూడ్డానికి వచ్చారన్నమాట—"

"అవునండీ. మీరెంతవరకు చదివారు?"

"ఎం.కామ్."

"ఉద్యోగం చేయాలని అనుకుంటున్నారా?"

"మీకు తెలీదా—నాకు ఎల్.ఐ.సి.లో ఉద్యోగం వచ్చింది".

గంట గడిచేసరికి ఎన్నాళ్ళుగానో పరిచయం వున్నవాళ్ళలా మాట్లాడుకోసాగాం.

"ఇప్పుడు చెప్పండి నమ్రతా..... మనం ఇంతసేపు మాట్లాడుకున్నాం కదా, నేనంటే మీకిష్టమేనా?"

కొద్ది క్షణాల మౌనం తర్వాత అంది "మిమ్మల్ని పెళ్లి చేసుకోవడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు కాని ఓ షరతు!"

"ఏమిటది?"

"మా నాన్న బడిపంతులుగా రిటైర్ అయ్యారు. పెళ్ళి జరిపించడం తప్ప కట్నం, లాంఛనాలు ఏమీ ఇచ్చుకోలేరు. ప్రతివారూ కట్నం గురించి ఆలోచించారే తప్ప నా గురించి అడిగినవారు మాత్రం లేరు. మొట్టమొదటిసారిగా మీరే..... వచ్చిన సంబంధాల్లో అంతా కట్నం గురించే అడిగారు కాబట్టి మీరూ అలాగే ఆలోచిస్తున్నారేమోనని...."

సిగ్గుపడకుండా స్పష్టంగా ఆమె మాట్లాడుతున్న నైజం నన్ను ఆకర్షించింది. అవును మరి–ఈనాటి యువకులు అమ్మాయి గురించి కాక, కట్నం ఎంత ఇస్తారు, తరువాత స్కూటర్, ఫ్రిజ్, టివి, ఇలాంటివి కొనిచ్చే తాహతు వుందా, మామ మనకు ఇలా ఎన్ని రోజులు పెట్టగలడు అనే ఆలోచిస్తున్నారు. కావలసింది సంపూర్ణ సహకారంతో ఆమె కాని, డబ్బు కాదు ముఖ్యం.

"చూడండి నమ్రతగారు! నాకు కావలసింది మీరే. అయితే నా షరతు కూడా ఒకటి వుంది....

పెళ్ళి అని జరిగే ఈ తంతు నాకిష్టంలేదు. సింపుల్‌గా ఆఫీస్‌కి వెళ్లి సంతకం పెడదాం".

"అంటే రిజిస్టర్ మ్యారేజా?"

"అవును. మీకిష్టం లేదా?"

"ఇష్టం లేక కాదు, మావాళ్ళు ఏమంటారోనని..." అర్థోక్తిగా ఆగింది.

"ఎవరో ఏదో అనుకుంటారని సంకోచిస్తే మనం ఎప్పుడూ ఏమీ చేయలేము. మనం చేస్తున్నది మంచి పనే అనే ఆత్మవిశ్వాసం మనకి వున్నంతవరకూ మనల్ని ఎవరూ ఏమీ అనరు"

"మీరు చాలా ఉన్నతమైన మనస్సు కలిగి వుండవచ్చు. కాని సమాజం అనేది ఒకటి వుందిగా. తరతరాల నుంచి వస్తున్న ఆచారాల్ని కాదు అంటే పెద్దవాళ్ళు బాధపడతారు. రేపు మా చెల్లి పెళ్ళి ఎటూ సంప్రదాయంగా చేయవలసిందే కదా. రెండూ కలిపి చెయ్యాలని నాన్న కోరిక—"

"మీ చెల్లికి సంబంధం చూశారా?"

"ఎప్పుడో చూశారు. నా పెళ్లి గురించే దానిని నాయిదా వేశారు".

"మీ చెల్లెలికి ఎంతిస్తున్నారు 'కట్నం'?"

"ఇరవై వేలు! ఎందుకంటే మా చెల్లెలు ఉద్యోగం చెయ్యడం లేదుగా—" నా భావం గ్రహించినట్టు జవాబుతో పాటు అంతరార్థాన్ని విడమరిచింది.

"ఉద్యోగం చేస్తే రేటు తగ్గుతుందా?"

"ఏమోనండీ ప్రతిదానికీ మీరు ఇలా అడిగితే నేను చెప్పలేను!"

"ఎప్పుడొచ్చావు బాబూ?" అంటూ నరసింహమూర్తిగారు వచ్చారు.

"వచ్చి చాలాసేపు అవుతోందండి".

"అయ్యయ్యో సమయానికి నేను లేనే! ఏమనుకోవద్దు బాబూ— అమ్మాయ్ కాఫీ తెచ్చి..." ఆయన తొందరపడుతూ మర్యాద చెయ్యబోతే అడ్డుకొని అన్నీ అయ్యాయన్నాను. నమ్రతతో వివరంగా మాట్లాడానని, మేమిద్దరం ఒక అవగాహనకు వచ్చామని కూడా చెప్పాను. పరస్పరం ఇష్టపడ్డామని తెలిసి ఆయన సంతోషాన్ని దాచుకోలేకపోయారు.

"అయితే అన్ని విషయాలు మాట్లాడే వుంటారు. ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకుందాము?"

"ముహూర్తమా! అది ఎందుకు?"

మూర్తిగారు విభ్రాంతుడైనట్టు కనిపించారు.

"అదేమిటి బాబూ మంచి రోజు చూసి చేసుకోవద్దూ? పెళ్లంటే నూరేళ్ళ బంధం! ముహూర్త బలం చాలా ము......" ఆయన్నింక చెప్పనివ్వకుండా—

"ఎందుకండీ మంచి రోజు! మా అమ్మమ్మా, బామ్మా, అత్తయ్య అందరూ మంచిరోజు చూసే చేసుకున్నారు. అయితే మా తాతయ్యలు, మా అత్తయ్య పోయారు... ముహూర్త బలమే వుంటే బతికున్నాళ్ళు వధూవరులు కలిసే వుండాలిగా!"

## ఏటి ఒడ్డున ఏకాంతం!

ఆనాటి మన తియ్యటి కబుర్లని
కరిగించుకున్న ఏటి నీటి కెరటాలు
ఈనాడు పలవరిస్తున్నాయి!
ఆనాటి మన పద సవ్వడులతో
పులకరించిన ఇసుక రేణువులు
ఈనాడు ప్రశ్నిస్తున్నాయి.!
ఆనాటి మన నిశ్శబ్ద భావాల్ని
దొంగిలించి దాచుకున్న గాలి తెరలు
ఈనాడు జాలి ప్రసరిస్తున్నాయి!

ఆనాటి మన స్నేహగీతాలకి
సాక్షులైన మనసుల్లోకలు
ఈనాడు బేలగా నిరీక్షిస్తున్నాయి
నేస్తం...
నువ్ తిరిగొచ్చేదాకా
ఈ ప్రకృతి...
ఆకృతి లేని భావం...!
శృతి తప్పిన సంగీతం!!

— కిరణ్‌ప్రభ.

# మార్పు

రచయిత చిరునామా
గొల్లపూడి శ్రీనివాస్ 5-66/3 మారుతినగర్ కొత్తపేట హైదరాబాద్-36



నా తర్కానికి మూర్తిగారుకొంచెం మొహం చిట్లించారు. కొంచెం గట్టిగా "దానిదేముంది! కాలం వస్తే ఎవరైనా పోతారు. వాళ్ళకి అలా రాసిపెట్టి వుంది పోయారు..." అన్నారు.

"అలాంటప్పుడు మంచిరోజు ఎందుకు? ఇవన్నీ నాకు నచ్చవు. నా ఇష్టాయిష్టాలు మీ అమ్మాయికి చెప్పేను. మీ అమ్మాయిని అడిగి మీకిష్టమైతే ఉత్తరం రాయండి వస్తాను" అని చెప్పి వచ్చేశాను.

******

"పెళ్ళి పనులు బాగా జరుగుతున్నాయా మూర్తిగారు?"

"ఏం పెళ్ళిలే..." నీరసంగా అన్నాడు మూర్తి.

"అదేమిటయ్యా ఏమయింది. కట్నం ఎక్కువ అడిగాడా ఏమిటి?"

"అదేంలేదు, అసలు వద్దన్నాడు!"

"ఏమిటి! మళ్ళీ అను-"

"అసలు కట్నం వద్దుట, ఏమీ వద్దుట – అమ్మాయిని పంపిస్తే చాలుట!"

"ఎంత అదృష్టం! నిజంగా నువ్వు నక్కని తొక్కి వచ్చావు మూర్తీ"

"ఏం నక్కనయ్యా బాబూ! పెళ్ళి చేసుకోడుట!!"

"పెళ్ళి చేసుకోడా! అదేమిటి! పెళ్ళి చేసుకోకుండా అమ్మాయిని తీసుకొని వెళ్తాడా?" నోరు మూతపడలేదు అవతలి పెద్ద మనిషికి.

"అది కాదు రిజిష్టర్ మ్యారేజి చేసుకుంటాడట. ఈ పెళ్ళి తంతు అంటే ఇష్టం లేదుట" మూర్తి గొంతులో నిరసన స్పష్టంగా వినిపిస్తోంది.

"అదేమిటీ మన ఇంటావంటా ఎక్కడైనా వుందా? ఏదో ఆవేశంలో అలా అని వుంటాడు! నీకెందుకు నువ్వు పరేనని ఉత్తరం రాయి... గప్‌చిప్‌గా లగ్గం పెట్టించు"

"వచ్చిన తరువాత ఒప్పుకోక పోతే..."

"ఎందుకు ఒప్పుకోడు! 'ఎంత పని నిమిషాలే' అని నేను కూర్చోబెడతానుగా"

"నీ మీద నమ్మకంతో పరేనని రాస్తున్నా...

"శుభం!"

** ** **

"హలో మామగారూ బాగున్నారా?"

"బాగే వున్నాను. ముహూర్తాలు ఈ నెలలోనే వున్నాయిట. తరువాత రాహుకాలంట – అప్పుడు ఎవరూ చేసుకోరు"

"ఆదివారం వచ్చేటట్టుగా చూడండి. ఎందుకంటే శనివారం మేము చేసుకుంటాము. ఆదివారం ఇక్కడికి పెళ్ళికి రావచ్చు."

"శనివారం మీరు చేసుకుంటారా? ఎందుకు? శనివారమే పెళ్ళి చేస్తాను. ముహూర్తం కూడా బాగుంది"

"అయితే శనివారం రాత్రి వుండేటట్టు చూడండి. మేం చేసుకొని వచ్చేసరికి టైమ్ పట్టచ్చు!"

"అంటే నువ్వు పెళ్ళి ఇక్కడ చేసుకోవా?"

"ఇక్కడ ఎలా చేసుకుంటాం? రిజిస్టర్ ఆఫీసు లేదుగా?"

"అంటే నీ రిజిస్టర్ మ్యారేజి వదలవా?"

"సారీ మీకు ముందే చెప్పేను... నాకీ పీటల పెళ్ళి నచ్చదని. అందుకు మీరు ఒప్పుకున్నాకే మనం ప్రొసీడయ్యాం!"

"సరే మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. నేను మాత్రం రాను!"

"అదేమిటండీ మీ కూతురు పెళ్ళికి మీరు రాకపోవడమేమిటి?"

"నా కూతురా అది! నువ్వు ఏమంటే అదీ అదే అంటోంది."

ఇంతలో నమ్రత వచ్చి "మీకెందుకండీ శనివారం వచ్చే పూచి నాది! సరేనా! నాన్న రాకపోతే అమ్మను తీసుకొని వస్తాను" అంది.

"మీ ఇష్టం సార్! నా ఉద్దేశ్యం మీరు మా పెళ్ళికి వస్తే బాగుంటుంది. తప్పకరండి! రాకపోతే మీ పెద్దరికమే పోతుంది" అని చెప్పి వచ్చేశాను.

శనివారం వచ్చింది. అనుకున్నట్టే తల్లిని తీసుకొని నమ్రత వచ్చింది. మామగారు రాలేదు. పెళ్ళి అయిపోయింది. పది నిమిషాలలో మా స్నేహితులతో హోటల్‌కి వెళ్ళి భోజనం చేశాము. మామగారు రానందుకు రాత్రి పెళ్ళికి వెళ్ళదలచుకోలేదు. వాళ్ళు నాకు ఏదో నచ్చ చెయ్యడం, నేను ఆగలేక వాళ్ళని తిట్టడం, వాళ్ళు మొహం ముడుచుకుని కూర్చోవడం ఇది అంతా ఎందుకని నమ్రతని మాత్రం పంపించాను.

** ** **

"పెళ్ళి బాగా అయింది. మీ వారు రాలేదేం అని అడిగారు." నమ్రత చెల్లెలి పెళ్ళి వర్ణిస్తోంది. "నీకు ముందే చెప్పానుగా నేను వస్తే ఏం జరుగుతుందో!"


"ఇది అంతా మనం రిజిస్టర్ మ్యారేజి చేసుకోవడం వలన వచ్చింది. లేకపోతే మా నాన్న రాకుండా నా పెళ్ళి ఏమిటి, మీరు లేకుండా మా చెల్లి పెళ్ళికి నేను ఒక్కతినే పోవడం ఏమిటి. అయినా మీ ఒక్కరికే కావాల్సి వచ్చిందా మార్పు, మిగతా వాళ్ళు మామూలుగా చేసుకుంటున్నారుగా..."

"ఏంటీ మీ వాళ్ళు నీకు బ్రెయిన్ వాష్ చేసినట్టున్నారే. ప్రతివాడు మనకెందుకులే అనుకుంటే ఈ సమాజం ఇలాగే వుంటుంది. గాంధీ, నెహ్రూలాంటి వాళ్ళు మనకెందుకులే అనుకుంటే మనకు స్వాతంత్ర్యం వచ్చేదా! మంచి అనేది వెంటనే రాదు, ఎందుకంటే మనిషి సమాజానికి భయపడినంత కాలం ఈ మార్పు రాదు. నువ్వు మామూలు పెళ్ళి అన్నావు. ఏంటి మామూలు పెళ్ళి? ఒకరి డబ్బు ఇంకొకరు వేలకువేలు, లక్షలు ఖర్చు చేయడమా! అయినా నువ్వు నేను వచ్చినప్పుడు 'మా నాన్న కట్నం ఇవ్వలేరు' అన్నావుగా. కట్నం ఇవ్వలేరు గాని పెళ్ళి చేస్తారా? ఏంటి చేసేది ....పెళ్ళి.... కళ్ళలో పొగ కొట్టించుకుంటూ అంత సేపు కూర్చోవడం, నీ మెడలో తాడు కట్టడం అంతేగా. ఈ తాడు అంటే నా కిష్టం లేదు. నాకు సెంటిమెంట్లూ లేవు. నెక్లెస్ బాగుందని నీ కోసం తెచ్చాను. నచ్చితే అది పెట్టుకో!"

"క్షమించండీ ఏదో కోపంలో అలా అన్నాను. నాకు చాలా ఆనందంగా వుంది. ఇంతగొప్ప మనస్సు వున్న వారు నా భర్తగా దొరకడం నా అదృష్టం..." అంటూ నెక్లెస్ బాక్స్ అందుకుంది పద్మ.

●●


మీ కోసం




న్యాయశాస్త్ర మరయ నన్యాయ మొనరించు
ధర్మశాస్త్రమొసగు దుర్మతంబు
జ్యోతిషంబు జనుల నీతి దప్పించును
విశ్వదాభిరామ వినుర వేమ!

మీ ఆహ్లాదం కొరకు ఈ శీర్షికను సమర్పిస్తున్నవారు:

- ఫిక్సడ్ డిపాజిట్స్
- రికరింగ్ డిపాజిట్స్
- హైర్ పర్చేజ్
- లీజింగ్

నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్-500 482. ఫోన్:228654, 37389, 228157.

Imageads-92